# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్ 31.01.2025 | 24 క్యారెట్లు 90,215.00 | కిలో వెండి 1,07,665.00 | 32 °C | సంపుటి:3 | సంచిక:210

www.vishalabharati.com




## 17 మంది మావోయిస్టులు
# లొంగుబాటు

- వారిలో ఆరుగురు మహిళలు
- ఏడాదిలో ఇప్పటివరకు 282 మంది మావోయిస్టులు లొంగుబాటు
- మావోయిస్టులంతా జనజీవన స్రవంతిలోకి రావాలి
- భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ రోహిత్ రాజు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** మావోయిస్టు పార్టీకి చెందిన 17 మంది సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఇందుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ బిరుదరాజు రోహిత్ రాజు శుక్రవారం పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో నిర్వహించిన

..మిగతా 2 లో



# కవితది ఆస్తులు, పదవుల పంచాయితీ

- రాష్ట్ర ప్రజలకు సంబంధం లేని అంశం
- డాడీ, డాటర్ సమస్య.. సిస్టర్, బ్రదర్ సమస్య
- వాళ్ల డ్రామాలో బీజేపీ భాగస్వామ్యం కాబోదు
- ఆమె ఎపిసోడ్‌పై బీజేపీ నేతలు స్పందించవద్దు
- దేశ రక్షణకు సంబంధించిన సున్నిత అంశాలపై
- రాహుల్‌గాంధీకి మెచ్యూరిటీ లేదు.
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:** బీజేపీలో మెర్జ్ కోసం ఎవరితో చర్చలు జరిగాయో... మాజీ సీఎం కేసీఆర్ ఆ ఆధారాలను బయట పెట్టాలని సవాల్ చేశారు. ఇది తెలంగాణ ప్రజలకు సంబంధం లేని అంశమని అన్నారు. కవిత ఎపిసోడ్‌పై బీజేపీ నేతలు స్పందించవద్దని కిషన్‌రెడ్డి ఆదేశించారు. పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలను భారత ఆర్మీ నేలమట్టం చేసిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిన 28 నిమిషాల్లోనే.. కీలక ఉగ్ర శిబిరాలను ధ్వంసం

..మిగతా 2 లో

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎపిసోడ్ ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంపై తాజాగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. శుక్రవారం ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ చేశారు. బీఆర్ఎస్ బీజేపీలో విలీనం చేసే కుట్ర జరుగుతుందంటూ కవిత చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. ఇది డాడీ, డాటర్ సమస్య.. సిస్టర్, బ్రదర్ సమస్య.. ఇది ఒక కుటుంబ సమస్య అని విమర్శించారు. ఆస్తులు, పదవుల పంచాయితీ ఇదని.. వాళ్ల డ్రామాలో తాము భాగస్వామ్యం కాబోమని స్పష్టం చేశారు.



## బీఆర్ఎస్‌కు ప్రజలు
# వీఆర్ఎస్ ఇచ్చారు

- బీఆర్ఎస్ కు కనీసం పోటీచేసే అభ్యర్థులు లేరు
- ప్రజలు బీజేపీకి దగ్గరవుతున్నారు
- దొంగే.. దొంగా.. దొంగా అని అరిచినట్లు బీఆర్ఎస్ తీరు
- రాష్ట్రంలో భవిష్యత్ అధికారం బీజేపీదే
- బీజేపీ ఎంపీ రఘునందన్ రావు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** రాష్ట్రంలో పదేళ్లు పాలించిన.. టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్ గా మారిన పార్టీకి రాష్ట్ర ప్రజలు వీఆర్ఎస్ ఇచ్చారని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కవిత ఎపిసోడ్‌పై మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పుడు బీఆర్ఎస్ తరపున పోటీ చేయడానికి కనీసం అభ్యర్థులు లేరని, తెలంగాణ ప్రజలు బీజేపీకి దగ్గరవుతున్నారని, బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే

..మిగతా 2 లో

# కరీంనగర్ నుంచి కుట్రలు

## బండి సంజయ్‌ను టార్గెట్ చేస్తూ రాజాసింగ్ వ్యాఖ్యలు

- రాజాసింగ్ సంచలన ఆరోపణలు
- గతంలో కిషన్ రెడ్డికి రాజాసింగ్‌కు మధ్య బండి సయోధ్య
- ప్రతీ ఎన్నికల్లో బీజేపీ నేతలు బీఆర్ఎస్ తో కుమ్మక్కయ్యారు
- దాంతో బీజేపీకి తీవ్ర నష్టం:బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. సొంత పార్టీ నేతలను ఉద్దేశించిన మాట్లాడిన ఎమ్మెల్యే.. ఎమ్మెల్సీ కవిత ఎపిసోడ్‌లో తన అభిప్రాయం చెప్పినందుకు కరీంనగర్ నుంచి తన మీద యుద్ధం స్టార్ట్ అయిందని పరోక్షంగా బండి సంజయ్‌ను ఉద్దేశించి కామెంట్స్ చేశారు. గతంలో కిషన్ రెడ్డికి రాజాసింగ్‌కు మధ్య బండి సయోధ్య కుదిర్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు లేటెస్ట్‌గా బండి సంజయ్‌ను టార్గెట్ చేస్తూ రాజాసింగ్ వ్యాఖ్యలు చేయడం కమల దళంలో

..మిగతా 2 లో



## జమ్ముకశ్మీర్‌లో అభివృద్ధి ఆగదు

- భారత్‌కు హాని చేస్తే తగిన రీతిలో సమాధానం
- పూంచ్ జిల్లాలో పర్యటించిన అమిత్ షా
- హోంశాఖ మంత్రి అమిత్ షా

2 లో

# బీఆర్ఎస్ మునిగిపోయిన నావ

- కేసీఆర్ కుటుంబంలో వాటాల పంచాయితీ మొదలైంది
- కవిత, రాజాసింగ్ వ్యాఖ్యలను చూస్తే బీజేపీలో బీఆర్ఎస్ విలీనం తథ్యం
- బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య లోపాయికారీ ఒప్పందం
- రాజాసింగ్ వ్యాఖ్యలపై సమాధానం చెప్పే దమ్ము కిషన్‌రెడ్డికి ఉందా
- టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ సరైన రీతిలో యుద్ధం చేయలేక అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రలోభానికి గురై వెనకడుగు వేశారని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్‌పై భారతదేశం చేసిన యుద్ధం తీరు తెన్నుల గురించి తెలియాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. ఇందిరా గాంధీ హయాంలో జరిగిన యుద్ధం..మోదీ హయాంలో జరిగిన యుద్ధాన్ని పోలుస్తూ ఇందిరాగాంధీ హయాంలోని 90 వేల మంది సైనికులు ముక్కుకు నెలకి రాశారని మహేష్ కుమార్ గౌడ్ షాకింగ్ కామెంట్స్ చేశారు .శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మహేష్ కుమార్ గౌడ్ చిట్‌చాట్ చేశారు. బీజేపీ నేతలు రాహుల్‌గాంధీపై అవాకులు చెవాకులు పేలుతున్నారు.. తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. సైనికులకు బాసటగా రాహుల్‌గాంధీ నిలిస్తే విమర్శలు చేయడం బీజేపీ నేతల దిగజారుడు తనానికి నిదర్శనమని మండిపడ్డారు. భారతదేశ ప్రజలు అడుగుతున్నారు.. పాకిస్థాన్‌పై

..మిగతా 2 లో



## కవిత ఎపిసోడ్
# టీ కప్పులో తుఫాన్

- అన్నిటికి శిక్ష తప్పదని వార్నింగ్
- ఒకరు ఆడమంటారు మరొకరు ఆడతారని విమర్శ
- బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్కటి కాదు చాలా తప్పులు
- ఢిల్లీలో బీజేపీ, బీఆర్ఎస్‌కు దోస్తానా
- భూభకాసురుల సంగతి త్వరలో తెలుస్తా
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎపిసోడ్ ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా

..మిగతా 2 లో

# లేఖకు కట్టుబడి ఉన్నాను

- కవిత పర్యటనకు బీఆర్ఎస్ నేతలు దూరం
- పార్టీలో జరుగుతున్న పరిణామాలపై ఆవేదన చెందే లేఖ
- అన్నింటినీ భరించుకుంటూ వచ్చా
- పార్టీ కోసం సిన్సియర్‌గా పనిచేశా
- సొంత అజెండా లేదు .. జాగృతి కార్యకర్తలు ఘన స్వాగతం
- మరోసారి కవిత సంచలన వ్యాఖ్యలు



**విశాల భారతి, స్టేట్ బ్యూరో:** జిల్లాలో ఎమ్మెల్సీ కవిత పర్యటన కొనసాగుతోంది. జాగృతి కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కవిత పర్యటనకు బీఆర్ఎస్ నేతలు దూరంగా ఉన్నారు. ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లాలోకు వచ్చిన ఎమ్మెల్సీ.. పలువురు జాగృతి నాయకులను పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియా నిర్వహించిన చిట్‌చాట్‌లో మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు కవిత. తాను రాసిన లేఖకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలపై ఆవేదన చెందే లేఖ రాశానని.. పార్టీ బాగు కోసమే లెటర్ రాసినట్లు తెలిపారు.సామాన్య

..మిగతా 2 లో

## జూరాలకు
# కొనసాగుతున్న వరద ఉద్ధృతి

- 5 గేట్లు ఎత్తి నీరు దిగువకు విడుదల
- కుడికాలువ ద్వారా 150 క్యూసెక్కుల నీటి విడుదల

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** జోగులాంబ గద్వాల జిల్లా జూరాల జలాశయానికి వరద ఉద్ధృతి కొనసాగుతోంది. జూరాల ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 60వేల క్యూసెక్కులు ప్రాజెక్టుకు వచ్చి చేరుతుండగా

..మిగతా 2 లో



vishalabharathi Telugu Daily

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

శనివారం,
31.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## కవితది ఆస్తులు, పదవుల పంచాయితీ

చేసిందని వివరించారు. ఎంతమంది ఉగ్రవాదులు చనిపోయారని.. రాహుల్‌గాంధీ అడిగి ఉంటే సంతోషపడే వాళ్లమని చెప్పారు. దేశ రక్షణకు సంబంధించిన సున్నిత అంశాలపై.. మాట్లాడే విషయంలో రాహుల్‌గాంధీకి మెచ్యూరిటీ లేదని మండిపడ్డారు. భారతసైన్యం ధైర్య, సాహసాలను అనుమానించేలా.. రాహుల్‌గాంధీతో సహా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. సైన్యం పరాక్రమాన్ని బూడిదలో పోసిన పన్నీరు మాదిరిగా.. రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. సైనికులను అవమానించేలా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ ప్రజలకు రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## 17 మంది మావోయిస్టులు

# లొంగుబాటు

తరువాయిభాగం

విలేకరుల సమావేశంలో వెల్లడించారు. మావోయిస్టు పార్టీ కాలం చెల్లిన సిద్ధాంతాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న నాయకులు, సభ్యులు వరుసగా లొంగుబాటు మార్గాన్ని ఎంచుకుంటున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో భాగంగానే జిల్లా పోలీసుల ఎదుట ఆరుగురు మహిళా సభ్యులతో సహా 17 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు చెప్పారు.

లొంగిపోయిన వారిలో ఇద్దరు ఏరియా కమిటీ సభ్యులు, నలుగురు పార్టీ సభ్యులు, 11 మంది మిలీషియా సభ్యులు ఉన్నట్లు వెల్లడించారు. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 282 మంది మావోయిస్టు పార్టీకి చెందిన సభ్యులు లొంగిపోయినట్లు వివరించారు. వారిలో ఒక డీవీసీఎం, 13 మంది ఏరియా కమిటీ/ పీపీసీ సభ్యులు, 32 మంది పార్టీ సభ్యులు, 105 మంది మిలీషియా సభ్యులు, 33 మంది ఆర్పీసీ సభ్యులు, 47 మంది డీపీకేఎంఎస్/ కేఏఎంఎస్, 30 మంది చైతన్య నాట్యమండలి, 21 మంది గ్రామ రక్షక దళ సభ్యులు ఉన్నట్లు వెల్లడించారు. ఇటీవల ములుగు జిల్లా పోలీసులు 20 మంది మావోయిస్టు పార్టీకి చెందిన సభ్యులను అరెస్టు చేయడంతో పాటు వారి వద్ద నుంచి 12 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మిగతా మావోయిస్టులంతా అజ్ఞాతాన్ని వీడి జనజీవన స్రవంతిలోకి రావాలని ఎస్పీ పిలుపునిచ్చారు. అనంతరం మావోయిస్టులకు ప్రోత్సాహక నగదు చెక్కులను ఎస్పీ అందజేశారు. ఈ సమావేశంలో కొత్తగూడెం అడిషనల్ ఎస్పీ (ఆపరేషన్స్) గోపతి నరేందర్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్, 141వ బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ ప్రీతా, 81వ బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ రవిశర్మ, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, చర్ల సీఐ రాజు వర్మ, ఆర్ఐ (ఆపరేషన్స్) రవి పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు ప్రజలు

# వీఆర్ఎస్ ఇచ్చారు

తరువాయిభాగం

పరిస్థితి లేదని అన్నారు. జనం గుండె చప్పుడుగా బీజేపీ మారిందన్నారు. తనపై వ్యక్తిగతంగా బురద జల్లేందుకు యత్నిస్తున్నారని, దొంగే.. దొంగా.. దొంగా అని అరిచినట్లు బీఆర్ఎస్ తీరు ఉందని రఘునందన్ రావు ఎద్దేవా చేశారు.

తెలంగాణలో బీఆర్ఎస్ ఎక్కడా లేదని, ఆ పార్టీ చెల్లని రూపాయని రఘునందన్‌రావు అన్నారు. వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్న పెయిడ్ బ్యాచ్‌లపై కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పెయిడ్ ఆర్టిస్టులతో పోస్టులు పెట్టిస్తున్నారని.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కూడా ఆరోపించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ కుటుంబ ఆస్తులే పెరిగాయన్నారు. 30 యూట్యూబ్ చానళ్లకు కేటీఆర్ జీతాలు ఇస్తున్నారని ,పేపర్, యూట్యూబ్ చానళ్ల ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు చేసిన మేలు ఏమీ లేదని రఘునందన్ రావు విమర్శించారు. తెలంగాణ ప్రజలకు కవిత ఏం మేలు చేశారో చెప్పాలన్నారు. అందుకే 2019 ఎంపీ ఎన్నికల్లో ఆమె ఓడిపోయారన్నారు. చెల్లని రూపాయి బీఆర్ఎస్‌కు బ్రాండింగ్ వేసుకునేందుకు యత్నిస్తున్నారని దుయ్యబట్టారు. ఒక్క అమరుడి కుటుంబాన్నైనా బీఆర్ఎస్ ఆదుకుందా అని ప్రశ్నించారు. పదేళ్లు అధికారంలో ఉండి ప్రజలకు ఏం మేలు చేశారని రఘునందన్ రావు నిలదీశారు.

బీఆర్ఎస్, బీజేపీ విలీనం చర్చలు జరిగాయని కవిత అన్నారని, విలీనం చేసుకోవడానికి తాము సిద్ధంగా లేమని రఘునందన్ రావు మరోసారి స్పష్టం చేశారు. 2014లో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుని మంత్రి పదవులు తీసుకున్నారని, మేము ప్రజల మనసులు గెలుచుకుని ఎన్నికల్లో గెలిచామని, ఎన్నికల్లో నేరుగా తమతో పోటీ పడలేకే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. బీఆర్ఎస్ విలీనం కోసం ఎవరు అడిగారని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో బీజేపీ ఒంటరిగా బలపడుతోందని, కేసీఆర్ కుటుంబంలో పంచాయతీ ఉంటే వాళ్లే తేల్చుకోవాలని, ఇందులోకి బీజేపీని ఎందుకు లాగుతున్నారని ఆయన అన్నారు. చిట్‌చాట్‌లు చేయడం ఎందుకని.. ధైర్యం ఉంటే ప్రెస్‌మీట్ పెట్టాలని రఘునందన్ రావు బీఆర్ఎస్‌కు సవాల్ చేశారు. తప్పించుకోవడానికే ఈ చిట్‌చాట్ ముచ్చట్లని, బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మడం లేదన్నారు. జనం గుండెల్లో బీఆర్ఎస్‌కు స్థానంలేదని, తెలంగాణలో భవిష్యత్ అధికారం బీజేపీదేనని రఘునందన్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు.

# జమ్ముకశ్మీర్లో అభివృద్ధి ఆగదు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఎలాంటి అవాంతరాలు ఎదురైనా, జమ్మూకశ్మీర్‌లో ప్రారంభమైన అభివృద్ధి కొనసాగుతుందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఉద్ఘాటించారు. భారత్‌కు హాని తలపెట్టాలని చూసిన వారికి తగిన రీతిలో సమాధానం ఇస్తామని హెచ్చరించారు. పూంచ్ జిల్లాలో పర్యటించిన అమిత్ షా, పాకిస్థాన్ దాడుల్లో దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించారు. ఈ దాడుల్లో మరణించినవారి కుటుంబాలను పరామర్శించిన అమిత్ షా వారికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. అనంతరం బాధిత కుటుంబాల్లోని యువకులకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. పాక్ దాడుల సమయంలో కశ్మీరీ పౌరులు, అధికారులు చూపిన ధైర్యం, దేశభక్తి దేశానికి మరింత బలాన్నిచ్చాయని అమిత్ షా పేర్కొన్నారు. దెబ్బతిన్న ప్రాంతాలకు కేంద్రం త్వరలోనే పునరావాస ప్యాకేజీ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. దాడుల సమయంలో పౌరులను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో రాష్ట్ర అధికార యంత్రాంగం చురుకుగా పనిచేసిందని అమిత్ షా ప్రశంసించారు. "జమ్మూకశ్మీర్ అభివృద్ధి ఆగిపోవడం కానీ, నెమ్మదించడం కానీ జరగదు. 2014లో ఎంత వేగంతో అభివృద్ధి ప్రారంభమైందో, అంతే వేగంతో కొనసాగుతుంది. నరేంద్ర మోదీ ప్రధాని అయ్యాక బంకర్లు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. దాదాపు 9,500 పైగా బంకర్లు నిర్మించాం. బంకర్లు ఆ మాడు రోజుల్లో పౌరుల ప్రాణాలు కాపాడడంలో కీలక పాత్ర పోషించాయి. పెద్దసంఖ్యలో మరిన్ని బంకర్లను భారత ప్రభుత్వం నిర్మిస్తుంది. వీటి సాయంతో ఏదైనా సమస్య వచ్చినప్పుడు ప్రజలను కాపాడగలం.పాక్ దురాక్రమణలను సమర్థవంతంగా అడ్డుకున్న బీఎస్ఎఫ్ను కేంద్ర హోంమంత్రి అమిత్షా ప్రశంసించారు. బీఎస్ఎఫ్ దెబ్బకు జమ్మూకశ్మీర్ సరిహద్దుల్లోని 118కిపైగా శత్రు స్థావరాలు ధ్వంసం అయ్యాయని ఆయన అన్నారు.

## జూరాలకు కొనసాగుతున్న వరద ఉద్ధృతి

తరువాయి భాగం

5 గేట్లు ఎత్తి 38,824 క్యూసెక్కులు నీటిని శ్రీశైలానికి విడుదల చేశారు. జూరాల ప్రాజెక్టుపూర్తి స్థాయి నీటిమట్టం 318.516 మీటర్లుగా ఉంది. జూరాల ప్రాజెక్టు ప్రస్తుత నీటిమట్టం 317.470 మీటర్లు. పూర్తి నీటినిల్వ 9.65 టీఎంసీలు. జూరాల జలాశయంలో ప్రస్తుత నీటినిల్వ 7.627 టీఎంసీలు. నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ కింద 15 వేల క్యూసెక్కులు విడుదలు చేశారు.జూరాల కుడి కాలువ ద్వారా 150 క్యూసెక్కుల నీటిని గద్వాల ఎమ్మెల్యే బండ్ల క్రిష్ణమోహన్ రెడ్డి విడుదల చేశారు. కుడి కాలువ గేట్లకు పూజలు చేసిన అనంతరం నీటిని ఎమ్మెల్యే విడుదల చేశారు. ఈ సందర్భంగా క్రిష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, ఈసారి వానలు ఎక్కువగా కురవడంతో జూరాలకు వరద నీరు వచ్చి చేరిందని, దీంతో కాలువలకు నీటిని విడుదల చేసుకుంటున్నామని అన్నారు. 18 ఏళ్ల తర్వాత ఎండాకాలంలో జూరాలకు వరదనీరు రావడం చాలా సంతోషకరమని అన్నారు.

# నియోజకవర్గం వ్యాప్తంగా నూతన మండల కమిటీని ఎన్నుకోవాలి

**- డీసీసీ నిర్మల జగ్గారెడ్డి ను కోరిన జహీరాబాద్ కాంగ్రెస్ నాయకులు**



**జహీరాబాద్ విశాల భారతి:** రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా,నియోజకవర్గం, మండల,గ్రామల నూతన కమిటీ నియమించాలని రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు జహీరాబాద్ నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని మండల, గ్రామల నూతన అధ్యక్షులకు నియమించాలని జిల్లా డీసీసీ కాంగ్రెస్ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డిను జహీరాబాద్ కాంగ్రెస్ నాయకులు సంగారెడ్డిలో కలసి వినతిపత్రం సమర్పించారు. అదేవిదంగా వివిధ మండలాల నుండి నూతన కమిటీకి దరఖాస్తు పత్రాలను ఆమెకు సమర్పించారు.ఈ సందర్బంగా జహీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..గత 10 సంవత్సరాల క్రితం నుండి జహీరాబాద్ లో నియోజకవర్గం వ్యాప్తంగా మండల అధ్యక్షులు కొనసాగుతున్నరని కావున నూతన కమిటీలకు కూడా అవకాశాలు ఇవ్వాలని పాత అధ్యక్షులకు మార్చిలని కొరారు. కావున గత 10 సంవత్సరాలనుండి హైకమాండ్ నూతన కమిటీ వేసిన దాఖలాలు లేవన్నారు. అందుకే 2018 2023 అసంబ్లీ ఎన్నికల్లో జహీరాబాద్ లో ఓటమి చెందామని ఆమెకు తెలిపారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ..కాంగ్రెస్ హైకమాండ్ ఆదేశాల మేరకు తప్పకుండ నూతన మండల కమిటీని వేయడం జరుగుతుంది అన్నారు. మళ్ళీ పాత అధ్యక్షులకు అవకాశం ఉండని ఖరాఖండిగా చెప్పారు. జూన్ మొదటి వారంలో జహీరాబాద్ లో సమావేశం నిర్వహిస్తామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.ముల్తాని, ఝరాసంగం మాజీ మండల ఎంపీపీ దేవిదాస్,మాజీ జడ్పీటీసీ వినిలా నరేష్,జహీరాబాద్ పార్లమెంట్ ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ బానోత్ రాజు నాయక్, కోహీర్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్,మాజీ ఎంపీటీసీ మల్లన్న పాటిల్,దుర్గాప్రసాద్,మాజీ సర్పంచ్ లు నవాజ్ రెడ్డి,అంబర్ సింగ్,నాగి శెట్టి,మాజీ కోప్షన్ మెంబర్ మైనొద్దీన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు హద్నూర్ మక్షుద్ షాహబ్,సుధాకర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,కౌకుంట్ల కృష్ణ,ఎక్కబల్,వివిధ మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కవిత ఎపిసోడ్ టీ కప్పులో తుఫాన్

తరువాయి భాగం

మారింది. ఈ వ్యవహారంపై తాజాగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పందించారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మంత్రి పొంగులేటి చిట్‌చాట్ చేశారు. కవిత ఎపిసోడ్ టీ కప్పులో తుఫాన్ అని కొట్టిపారేశారు. ఒకరు ఆడమంటారు మరొకరు ఆడతారని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్కటి కాదు చాలా తప్పులు చేశారని... అన్నిటికి శిక్ష తప్పదని వార్నింగ్ ఇచ్చారు. కేసీఆర్ దగ్గర దెయ్యాలు ఉన్నాయని కవిత అంటున్నారని.. ఆ దెయ్యాలు ఎవరో కవితనే చెప్పాలని అన్నారు. దేవుడు, దెయ్యాలు అంటున్న కవిత నోరు ఎందుకు విప్పడం లేదని ప్రశ్నించారు. కవిత నోరు విప్పాలని.. ఆమె ఏం చెబుతుందో వినాలని తాము కూడా చూస్తున్నామని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్‌కి బీజేపీతో బంధం ఉందని కవిత స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. బీజేపీ ఎమ్మెల్యే కూడా ఈ విషయాన్ని అంగీకరించారని చెప్పారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి. మాజీమంత్రి కేటీఆర్‌కు ఈడీ అంటే ఉత్సాహం ఎక్కువగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈడీ అధికారులు తన ఇంటికి ఎప్పుడూ రాలేదని... వారు తన ఇంటికి ఎందుకు రావట్లేదో.. కేటీఆర్ అడిగితే బాగుంటుందని చెప్పారు. ఢిల్లీలో బీజేపీ, బీఆర్ఎస్‌కు దోస్తానా ఉందని ఆరోపించారు. కవితనే ఆ విషయం స్వయంగా చెబుతున్నారని అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ సీఎం రేవంత్‌రెడ్డిని కలవడం లేదని ప్రతిపక్షాలు చెబుతున్నాయి.. కానీ అర్ధరాత్రయినా రాహుల్‌గాంధీని కలిసే చనువు రేవంత్‌రెడ్డికి ఉందని స్పష్టం చేశారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి. గత కేసీఆర్ ప్రభుత్వంలోని భూభకాసురుల సంగతి త్వరలో తెలుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు ఎవరిని పిలవాలో తమ ప్రభుత్వం చెప్పదని తేల్చిచెప్పారు. ప్రభుత్వమే చెప్పేది ఉంటే కేసీఆర్‌నే ముందు పిలవాలని చెప్పేవాళ్లమని అన్నారు. కాళేశ్వరంలో ఎల్ అండ్ టీ కంపెనీ కూడా ముద్దాయిగా ఉందని చెప్పారు. తప్పు చేసి దొరికి కూడా తండ్రి, కొడుకులు (కేసీఆర్, కేటీఆర్) దబాయిస్తున్నారని ధ్వజమెత్తారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ వచ్చిన తర్వాత తప్పుచేసిన వారిపై సీరియస్ యాక్షన్ ఉంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు.

# లేఖకు కట్టుబడి ఉన్నాను

తరువాయి భాగం

కార్యకర్తలు ఏమి కోరుకుంటున్నారో అదే విషయాన్ని లేఖ ద్వారా పార్టీ చీఫ్ కేసీఆర్‌కు వివరించానని తెలిపారు. పార్టీ కోసం మొదటి నుంచి కష్టపడ్డానని అన్నారు. పదేళ్లుగా ఎంతో ఆవేదనను అనుభవించానని.. అన్నింటినీ భరించుకుంటూ వచ్చానని చెప్పారు. పార్టీలో అనేక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. పార్టీ అభివృద్ధి కోసం, పార్టీ బలోపేతం కోసం ఎంతగానో కృషి చేశానన్నారు. ఉద్యమం నుంచి మొదలు బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక కూడా పార్టీ కోసం సిన్సియర్‌గా పనిచేశానని.. అయినప్పటికీ కొన్ని అంశాలు తనను బాధించాయన్నారు. అంతేకాకుండా.. తనను జైలు పాలు చేసిన బీజేపీలో బీఆర్ఎస్‌ను విలీనం చేయాలని చూశారని, బీజేపీతో పొత్తు పెట్టుకోవాలని అనుకున్నారని చెప్పారు. తాను జైల్లో ఉంటే బీజేపీతో పొత్తు ప్రస్తావన తేవడంతో ఆవేదన చెందానని ఎమ్మెల్సీ అన్నారు. బీజేపీతో కలవడం అనవసరమని.. ఆ పార్టీతో కలిసిన ఏ పార్టీ కూడా బతికి బట్ట కట్టలేదని వ్యాఖ్యలు చేశారు. అందుకోసమే విలీనం వద్దంటూ పార్టీకి లేఖ ద్వారా స్పష్టం చేశానని చెప్పుకొచ్చారు. అధినేతను కలవాలని, చెప్పాలని ప్రయత్నం చేశానని.. తన తండ్రిని కలిసేందుకు అవకాశం వచ్చినా.. లెటర్ లీక్‌తో తాను కలవలేకపోయినట్లు చెప్పారు. గతంలో కూడా లేఖలు రాశానని.. కానీ ఈసారి తనను టార్గెట్ చేస్తూ ఒక పథకం ప్రకారమే లేఖను లీక్ చేశారని మరోసారి చెప్పారు. లెటర్ లీక్ చేసిన వారెవరో తేల్చాలని అన్నారు. తనకంటూ సొంత అజెండా ఏమీ లేదన్నారు. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేయడానికి ఒప్పుకోనని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. కాగా.. గత రెండు రోజులుగా కవిత పరిణామాలు, ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రకంపనలు సృష్టిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా మరోసారి కవిత తన మనసులో మాటను చిట్‌చాట్ ద్వారా బయటపెట్టారు. దీంతో కవిత ఎపిసోడ్ బీఆర్ఎస్‌లో తీవ్ర సంచలనంగా మారింది. ఎమ్మెల్సీ కవిత పర్యటనపై బీఆర్ఎస్ అధిష్టానం పూర్తిస్థాయిలో నిఘా పెట్టింది. పార్టీకి సంబంధించి నేతలు ఎవరెవరు వెళ్తున్నారనే దానిపై ఆరా తీసింది. సొంత మీడియా ప్రతినిధులతో పర్యటన మొత్తాన్ని చిత్రీకరించాలని ఆదేశించింది. న్యూస్ అవసరం లేదని.. కవిత వెంట ఎవరెవరు ఉన్నారో వివరాలు ఇవ్వాలని ఆదేశించినట్లు తెలుస్తోంది.

# బీఆర్ఎస్ మునిగిపోయిన నావ

తరువాయి భాగం



యుద్ధంలో సాధించింది ఏమిటి.. కోల్పోయింది ఏమిటని ప్రశ్నల వర్షం కురిపించారు. అపర ఖాళీ మాత ఇందిరాగాంధీ అని వాజ్‌పాయ్ కొనియాడిన విషయం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి తెలవకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఇందిరా గాంధీ హయాంలో వందల సర్జికల్ స్ట్రైక్స్ జరిగాయని గుర్తుచేశారు. సైనిక రహస్యాలను రాజకీయ స్వార్థం కోసం బీజేపీ వాడుకొని లబ్ధి పొందాలని ప్రయత్నిస్తోందని ధ్వజమెత్తారు మహేష్ కుమార్ గౌడ్. బీఆర్ఎస్ మునిగిపోయిన నావ అని.. ఆ నావలో ఉన్న వస్తువులు (డబ్బుల) కోసం మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంలో కొట్లాట జరుగుతోందని మహేష్‌కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. తెలంగాణలో ఎనిమిది సీట్లు ఉన్న బీజేపీతో కలిస్తే బీఆర్ఎస్ ఎనిమిది స్థానాలకు పరిమితమవుతుందని ఎద్దేవా చేశారు. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలపై సమాధానం చెప్పే దమ్ము కిషన్‌రెడ్డికి ఉందా అని సవాల్ విసిరారు. బీజేపీ నేతలు ముందుగా వారి ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలకి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు కవిత, రాజాసింగ్ వ్యాఖ్యలను పోల్చి చూస్తే బీజేపీలో బీఆర్ఎస్ విలీనం తథ్యమని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. కేసీఆర్ కుటుంబంలో వాటాల కోసం పంచాయితీ మొదలైందని అన్నారు. నోటీసులు రాగానే కేసీఆర్, ఈటల రాజేందర్‌కి పాత బంధం మళ్లీ చిగురుచ్చిందని ఎద్దేవా చేశారు. కుల సర్వే బీసీలకు వెన్నుదన్నుగా నిలుస్తోందని ఉద్ఘాటించారు. కాళేశ్వరం విషయంలో నోటీసులు రాగానే ...శామీర్‌పేటలోని ఓ ఫాంహౌస్‌లో మాజీ మంత్రి హరీష్‌రావుతో ఈటల రాజేందర్ సమావేశం అయ్యారని ఆరోపించారు మహేష్ కుమార్ గౌడ్. హరీష్‌రావుతో కలిసి ఈటల కేసీఆర్‌తో ఫోన్‌లో సంభాషించారని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. కవిత లెటర్ లీక్ వెనక ఆమె ప్రమేయం లేదా కేసీఆర్ కుటుంబ సభ్యుల ప్రమేయం ఉండవచ్చని షాకింగ్ కామెంట్స్ చేశారు. రాజాసింగ్, కవిత వ్యాఖ్యలతో ముడుపులు, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య లోపాయికారీ ఒప్పందం గుట్టు వీడిందని చెప్పుకొచ్చారు. బీజేపీ, బీఆర్ఎస్ మైత్రి గురించి కవిత చెప్పకనే చెబుతున్నారని అన్నారు. కేసీఆర్, కిషన్‌రెడ్డి కలవడం వల్లే బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగించారని బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ పరోక్షంగా చెబుతున్నారని అన్నారు. రాజాసింగ్ లేవనెత్తిన అంశాలకు జవాబు చెప్పకుండా రాహుల్ గాంధీపై విమర్శలు చేయడం బీజేపీ నేతల చేతగానితనమని మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కరీంనగర్ నుంచి కుట్రలు

తరువాయి భాగం

మరోసారి చర్చకు దారి తీసింది. ఇక బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత నిన్న మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేస్తారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. జైల్లో ఉన్న సమయంలోనే ఈ ప్రతిపాదన వచ్చిందని తెలిపారు. తాను పార్టీలో ఉన్నంత కాలం అది కుదరదన్న ఉద్దేశంతోనే తనను కేసీఆర్‌కు దూరం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. తనను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కేసీఆరే తన నాయకుడుని, ఇతరుల నాయకత్వంలో తాను పనిచేయనంటూ కవిత చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. ఇక కవిత చేసిన వ్యాఖ్యలను సమర్థించారు బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్. బీజేపీలో బీఆర్ఎస్ పార్టీ విలీనమంటూ కవిత చెప్పిన మాటలు నిజమేనేమో అని అన్నారు. పెద్ద ప్యాకేజీ దొరకితే తమ వాళ్లు ఎప్పుడో బీఆర్ఎస్‌తో కలిసిపోయేవారని అన్నారు. ప్రతీ ఎన్నికల్లో బీజేపీ నేతలు కుమ్మక్కయ్యారని అందువల్ల పార్టీ చాలా నష్టపోయిందంటూ రాజాసింగ్ సంచలన కామెంట్స్ చేసిన విషయం తెలిసిందే. అయితే బీజేపీ హైకమాండ్ నుంచి ఆదేశాలు వచ్చినప్పటికీ తెలంగాణ బీజేపీ నేతల తీరు మారడం లేదు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి వ్యాఖ్యలను పార్టీ నేతలే పట్టించుకోని పరిస్థితి. పార్టీకి నష్టం కలిగించేలా నేతలు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారు.



శుక్రవారం రోజు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ చీగిరింత పారిజాత నర్సింహా రెడ్డి పెళ్లిరోజు సందర్బంగా వారు నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించి మరెన్నో సేవ కార్యక్రమాలు చేయాలఅని కోరడం జరిగింది..ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు జెల్ల రమేష్ గౌడ్, గిరి, రాముగౌడ్, విక్రమ్ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు..

హైదరాబాద్-విశాల భారతి..

## విద్యార్థులందరికి యూనిఫామ్స్

**గరిడేపల్లి, విశాలభారతి:**

మండల విద్యాధికారి శ్రీ పానుగోతు చత్రు నాయక్ , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము సరఫరా చేసిన ఉచిత ఏకరూప దుస్తులను ఈరోజు గరిడేపల్లి మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఒక జత దుస్తులను అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి సైదులు బాల సైదిరెడ్డి చంద్రయ్య రవీందర్ రెడ్డి పాపయ్య ముత్యాలరావు లక్ష్మీనారాయణ నాగేశ్వరావు రమేషు మంగమ్మ నాగేశ్వరరావు సిఆర్పిలు రామకృష్ణ రాములు వెంకటేశ్వర్లు అశోకుడు కోటయ్య మొదలగువారు పాల్గొన్నారు. పాఠశాలలు తెరవక ముందే ఉచిత ఏకరూప దుస్తులు మరియు ఉచిత పాఠ్యపుస్తకాలు రావడం చాలా సంతోషకర విషయం అని అందరూ ఉపాధ్యాయులు , విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.




## హెచ్ఆర్జెఆర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**తొర్రూరు, విశాలభారతి:**

తొర్రూరులో ఉచిత వైద్య శిబిరంను జూన్ 1న వైద్య సేవల మేళా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని, హెచ్ఆర్జె ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ మరియు అజరా హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో జూన్ 1వ తేదీన తొర్రూరులో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు.ఈ విషయాన్ని ట్రస్ట్ ఫౌండర్ మరియు ఛైర్‌పర్సన్ శ్రీమతి హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి తొర్రూరు పార్టీ కార్యాలయంలో వెల్లడించారు.ఈ వైద్య శిబిరం జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించబడనుంది. శిబిరంలో అనేక విభాగాల్లో ప్రముఖ వైద్యులు తమ సేవలు అందించనున్నారు. ముఖ్యంగా జనరల్ మెడిసిన్, షుగర్, బీపీ,ఈసీజీ, థైరాయిడ్, గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరీక్షలు, పిల్లల వైద్యం, కంటి పరీక్షలు, ఉచిత కళ్లద్దాల పంపిణీ,చర్మ మరియు నరాల సంబంధిత వైద్యం, క్యాన్సర్ స్క్రీనింగ్ వంటి సేవలు అందుబాటులో ఉండనున్నాయి. అంతేకాక, అవసరమైన మందులు కూడా ఉచితంగా పంపిణీ చేయనున్నారు .ఈ శిబిరాన్ని పాలకుర్తి శాసనసభ్యులు యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించనున్నారు.వైద్య సేవలు అందుబాటులోకి రావడంతో స్థానిక ప్రజలలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవాలని నిర్వాహకులు సూచిస్తున్నారు..

## రేవంత్ వ్యాఖ్యలు జాతీయ భద్రతకు విఘాతంగా ఉంది

**తొర్రూరు, విశాలభారతి:**



నిన్న జరిగిన జైహింద్ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు చాలా దురదృష్టకరమైనవని, జాతీయ భద్రతకు విఘాతం కలిగించే విధంగా ఉన్నాయి అని, వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని జాతికి క్షమాపణలు చెప్పాలని బీజేపీ తొర్రూరు మండల మాజీ అధ్యక్షులు, జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లె కుమార్ డిమాండ్ చేశారు. పహల్గావ్ ఉగ్ర దాడి తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ గారు భారత సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చి ఆపరేషన్ సింధూర్ తో పాకిస్థాన్ లో ఉన్న 9ఉగ్రవాద స్థావరాలను పూర్తి స్థాయిలో ధ్వంసం చేసి వంద మంది ఉగ్రవాదుల ను అంతం చేసి, ఉగ్రవాదుల ను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ లోని 11ఏయిర్ బేస్ లను నేలమట్టం చేసి పాకిస్థాన్ కు కోలుకోలేని రీతిలో చావుదెబ్బ తీశారనిఈఘటనతో ప్రపంచం మొత్తం ఉలిక్కిపడి భారత్ వైపు చూసింది అని,ప్రతీ భారతీయుడు గర్వంగా ఫీల్ అవుతుంటే కాంగ్రెస్ పార్టీ నేతలు రాహుల్ గాంధీ మరియు రేవంత్ రెడ్డి మాత్రం ఆపరేషన్ సిందూర్ విజయాన్ని,మన త్రివిధ దళాల సత్తా ను తక్కువ చేస్తూ వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటు అని, సాక్షాత్తు పాకిస్థాన్ ప్రధానమంత్రి భారత్ పై దాడులు చేయాలని అనుకునే లోపే భారత్ మాపై ఊహించని రీతిలో క్షిపణి దాడులు చేసి కోలుకోలేని నష్టం చేసింది అని, చావుదెబ్బ తీశారు అని చెబుతుంటే రేవంత్ రెడ్డి కేవలం రాహుల్ గాంధీ మెప్పు పొందడం కోసం దుర్మార్గంగా ప్రధాని నరేంద్ర మోడీ గారి పై,మన త్రివిధ దళాల శక్తి సామర్థ్యాల పై అనుమానం రేకెత్తించేలా మాట్లాడడం తగదని, వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని జాతికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420హామీలను అమలు చేయడం చేతకాక,మంత్రివర్గ విస్తరణ చేసుకునే దమ్ము లేక, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంలో పూర్తిగా వైఫల్యం చెంది ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకొని,తీవ్ర మనోవేదన లోనై నోటికొచ్చినట్టు ఏది పడితే అది మాట్లాడితే ప్రజలు హర్షించరని, తెలంగాణ ఆడపడుచుల తో విదేశీ అందాల భామల కాళ్ళు కడిగించి తెలంగాణ మహిళల ఆత్మ గౌరవాన్ని, తెలంగాణ ఆడబిడ్డల ఆత్మాభిమానాన్ని ,పౌరుషాన్ని,పరాక్రమాన్ని అవమానించిన రేవంత్ రెడ్డి నుంచి ఇలాంటి జాతి వ్యతిరేక,ధేశ వ్యతిరేక వ్యాఖ్యలు తప్ప మరేమీ ఆశించలేం అని ఆరోపించారు.డిల్లీకి పోయి వచ్చిన ప్రతీసారి రేవంత్ రెడ్డి సొంత పార్టీ నేతల నుంచి తనను తాను రక్షించుకోవడానికి గల్లీలో చిల్లర మాటలు మాట్లాతుంటాడని, రేవంత్ రెడ్డి కి పోయే కాలం దగ్గర పడిందని అందుకే పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నాడని పల్లె కుమార్ ఆరోపించారు.రేవంత్ రెడ్డి కి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో గాడి తప్పిన పాలన,అకాల వర్షాలు కురిసి ధాన్యం తడిసి మొలకెత్తి తీవ్రం గా నష్ట పోయిన రైతులను ఆదుకోవడం పై మరియు విద్యా సంవత్సరం ప్రారంభం కావస్తున్నా ఇప్పటికీ పాఠశాలలో కనీస, మౌళిక సదుపాయాలు లేక కనీసం టాయ్లెట్స్, మంచినీరు కూడా లేక వెక్కిరిస్తున్న ప్రభుత్వ విద్యారంగం,ఫీజు రీయింబర్స్మెంట్ , స్కాలర్షిప్ అందక గత ఏడాదిన్నర కాలంగా తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల సమస్యలు తీర్చడానికి ద్రుష్టి సారిస్తే మంచిదని,నిరంతర అభివృద్ధి ప్రధాత భారత్ ను విశ్వ గురువుగా చేయాలనే సంకల్పంతో శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ గారి ని విమర్శించే స్థాయి,అర్హత రేవంత్ రెడ్డి కి లేదని, నరేంద్ర మోడీ పెద్ద శిఖరం అని,రేవంత్ రెడ్డి అందులో రవ్వంత మాత్రమే అని గుర్తుంచుకుంటే మంచిదని ఎద్దేవా చేశారు.



## విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి

**అడ్డగూడూరు, విశాలభారతి:**

మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో చిగుళ్ల వెంకన్న ఎద్దు విద్యుత్ షాక్ తో శుక్రవారం మృతి చెందింది. రైతు వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రోజు వారిగా మేతకు ఎడ్లను మేపుతుండగా సాయంత్రం వర్షం రావడంతో ట్రాన్స్ఫార్మర్స్ దగ్గరగా మేస్తున్న ఎద్దు విద్యుత్ షాక్ తో మృతి చెందిందని వాపోయారు. ట్రాన్స్ఫార్మర్స్ పూర్వం నుండి కిందికి ఉందని విద్యుత్ అధికారులు పైకి లేపలేకపోయారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రమాదకరమైన ట్రాన్స్ఫార్మర్స్ ను గుర్తించాలి కరెంటు స్థంభాలు లేకుండా గుంజలు నాటి ,నేలపైన పరిచిన కరెంటు తీగలను గుర్తించి విద్యుత్ అధికారులు తగుచర్యలు తీసుకోవాలని, రైతు వెంకన్న ఎద్దు సుమారు లక్షా ముప్పై వేలు ఉంటుందని ప్రభుత్వం న్యాయం చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# యాసంగిలోనూ రికార్డ్ స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు

- వానా కాలం పంటలకు ముందస్తు ప్రణాళికలు.
- అర్హులైన లబ్ధిదారులకు తెల్ల రేషన్ కార్డులు.
- 10,665 కోట్ల వ్యయంతో 2.81 కోట్ల మందికి ఉచితంగా సన్న బియ్యం.
- నీటి సామర్థ్యం పెంపుకై ప్రాజెక్టులలో పూడిక తీత పనులు.
- బి.ఆర్.ఎస్ పాలనలో నీటిపారుదల రంగం విధ్వంసం.
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.




**సూర్యాపేట,విశాలభారతి:**

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వానాకాలం సీజన్ లో రికార్డ్ సృష్టించిన ధాన్యం దిగుబడి యాసంగి సీజన్ లోనూ అదే రికార్డు పునరావృతం అయ్యిందని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా రైతాంగం పట్ల అనుసరించిన విధానాలే రికార్డు స్థాయిలో పంట దిగుబడికి తార్కాణమన్నారు. శనివారం సూర్యాపేట కలెక్టర్ కార్యాలయంలో సహచర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలతో కలసి ధాన్యం కొనుగోళ్లు, వానాకాలం సీజన్ వ్యవసాయ ప్రణాళికలు, ఇందిరమ్మ ఇళ్ళు,భూ భారతి, నీటిపారుదల రంగంపై జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారుఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ముందెన్నడూ లేని రీతిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ జరగనంత దిగుబడి ఈ సంవత్సర కాలంలో వానాకాలం, యాసంగి సీజన్ లలో వచ్చిందని ఒక్క మాటలో చెప్పాలి అంటే ఇది ఆల్ టైం రికార్డ్ గా ఆయన అభివర్ణించారు. తెలంగాణా రైతాంగం పండించిన పంటలో చివరిగింజ వరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలందరికీ తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ఆయన సుస్పష్టం చేశారు. నిరుపేదలకు సన్న బియ్యం అందించాలన్న చారిత్రత్మక నిర్ణయానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం 10,665 కోట్లను వ్యయం చేసి అర్హులైన నిరుపేదలకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున ఉచితంగా నాణ్యమైన బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు.పేదల ఆకలిని తీర్చేందుకు ప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మకమైన నిర్ణయం సన్నబియ్యం పంపిణీ అన్నారు. అప్పటి వరకు అందించిన దొడ్డు బియ్యం ప్రజలు వినియోగించక పోగా పక్కదారులు పట్టి అనేక అక్రమాలకు తెర లేస్తుండడంతో గమనించిన రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణికీ శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్టులలో నీటి సామర్థ్యం పెంపుకు రాష్ట్ర ప్రభుత్వం అంకురార్పణ చుట్టిందన్నారు. బి.ఆర్ ఎస్ పాలనలో భ్రష్టు పట్టిన నీటిపారుదల రంగంలో వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుట్టామన్నారు. అందులో భాగంగానే మట్టి మెటలు ,ఇసుక దిబ్బేలతో పేరుకు పోయిన చారిత్రాత్మక శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో పూడిక తీత మొదలు పెట్టి నీటి సామర్థ్యం పెంపుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందన్నారు. బి.ఆర్.ఎస్ హయంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆయన స్పందిస్తూ భవిష్యత్ తరలను అప్పుల ఊబిలో దింపారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో చేవెళ్లప్రాణహిత పేరుతో కేవలము 38 వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టును రీ డిజైన్ పేరుతో లక్ష కోట్లకు పెంచి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని ఆయన దుయ్యబట్టారు. ప్రాధాన్యత క్రమంలో పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణాలకు రూట్ మ్యాప్ రూపొందించిన రాష్ట్ర ప్రభుత్వం అందుకు అందుకు అవసరమైన భూ సేకరణను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు ప్రజా సమస్యలపై సత్వర చర్యలు ఉంటాయన్నారు. ఫిర్యాదుల విషయంలో అధికారులు సకాలంలో స్పందించని పక్షంలో చర్యలు కఠినంగా ఉంటాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్లమెంట్ సభ్యులు శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూర్ జై వీర్ రెడ్డి, ఎమ్మెల్సీ లు శివ శంకర్, నెల్లి కంటి సత్యం,రాష్ట్ర పర్యాటక శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, నల్గొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి, యాదాద్రి భువనగిరి కలెక్టర్ హనుమంత రావు, వివిధ కార్పొరేషన్ ల చైర్మన్ లు, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.




## యువత మేలుకో.. డ్రగ్స్ వదులుకో

**వాజేడు, విశాలభారతి:**

వాజేడు మండల లో పేరూరు పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో యువకులు ఆరోగ్యానికి హానికరమైన ప్రభుత్వం నిషేధించిన మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, ప్రభుత్వం నిషేధించిన మత్తుకు బానిసై భవిష్యత్తును పాడుతీసుకోవద్దని యువత మేలుకొని మత్తు పదార్థాలకు నాటు సార,మద్యానికి దూరంగా ఉండి భవిష్యత్తును కాపాడుకోవాలని పోలీస్ స్టేషన్ సిబ్బంది సూచించారు.




## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న గుత్తిందార్లపై ఫిర్యాదు

- అక్రమ ఇసుక రవాణా అరికట్టకుంటే ఆందోళన చేస్తాం సిపిఎం, బి ఆర్ ఎస్ మండల నాయకులు హెచ్చరిక

**వాజేడు, విశాలభారతి:**

మండల పరిధి ధర్మారం పట్టా ల్యాండ్ ఇసుక ర్యాంపు పేరు తో కొందరు గుత్తెందారులు అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్నారంటూ ములుగు జిల్లా వాజేడు మండల తహసిల్దార్ శ్రీనివాస్ కు వాజేడు మండల సిపిఎం పార్టీ మరియు బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు ఫిర్యాదు చేశారు. ధర్మారం ఇసుక ర్యాంపు పట్ట భూమి పేరుతో అనుమతి తీసుకున్న సర్వే నెంబర్ గల భూమిలో కాకుండా వాటా పేరు మీద ప్రక్కనే ఉన్న గోదావరిలో ఇసుకను అక్రమంగా గుత్తిందారులు తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. అనమతి పొందిన సర్వే నెంబరు భూమి గోదావరి ఒడ్డు పై ఉన్నప్పటికీ ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘిస్తూ ఇసుక ర్యాంపు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ అధికారులు స్పందించి వెంటనే అక్రమ ఇసుక రవాణా చేస్తున్న గుత్తిందర్లపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి. అధికారుల నిర్లక్ష్యం చేస్తే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు పెనుమల్ల కృష్ణా రెడ్డి, సిపిఎం పార్టీ నాయకులు దామోదర్, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ దేవాలయం విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

- పాల్గొన్నా కార్పొరేటర్ కొప్పల నర్సింహ్మా రెడ్డి,సీఐ నాగరాజు గౌడ్

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

హయత్ నగర్ ప్రాంతంలోని వర్ధా నగర్ కాలనీలో శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ దేవాలయం (దేవత ) విగ్రహ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సురాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి, హయత్ నగర్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ దేవాలయ కమిటీ సభ్యుల తో కలిసి శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఆలయ కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరి కృషితో ఈ యొక్క ఆలయాన్ని నిర్మించుకొని చుట్టుపక్కల కాలనీవాసులు అందరికీ ఆషాడ మాసంలో ఎంతో అంగరంగ వైభవంగా బోనాల నిర్వహించుకునేందుకు ఈ యొక్క దేవాలయం నిర్మించినందుకు వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ ఎస్సై ఆనంద్ కుమార్,ఆలయ కమిటీ సభ్యులు,కాలనీ వాసులు, భక్తులు, బీజేపీ డివిజన్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## శిక్షణ ఉత్తమ ఫలితాలను సాధిస్తుంది

- ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమం ముగింపు
- 14 మంది ఉపాధ్యాయులకు సన్మానం

**విశాలభారతి, రాజేందర్ నగర్ :**

ఐదు రోజుల ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా కోర్స్ డైరెక్టర్ మరియు ఎంఈఓ శంకర్ రాథోడ్ శిక్షణ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న 14 మంది ఉపాధ్యాయులను సన్మానించారు. శిక్షణ కార్యక్రమాన్ని గురించి ఉపాధ్యాయులు మాట్లాడుతూ శిక్షణలోని అంశాలను పాఠశాల స్థాయికి తీసుకువెళ్లి ఉత్తమ ఫలితాలను సాధిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమానికి ఆర్పీలు శిక్షణకు సంబంధించిన అంశాలను చక్కగా వివరించినందుకు మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ అభినందించారు

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం,
31.05.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## రోడ్డుపై ప్రయాణం చేయాలంటే నరకం చూడాల్సిందే



ఆర్మూర్,విశాలభారతి:
డొంకేశ్వర్ మండలంలోని నూత్ పల్లి నుండి నడుకుడ గ్రామానికి వెళ్లే రోడ్డు పై ప్రయాణం చేయాలంటే నరకం చూస్తున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుపై గుంతలు గుంతలుగా ఏర్పడి నీరు నిలుస్తుంది. రాత్రి వేళలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ గడ్డం చిన్నారెడ్డి అన్నారు. ఇకనైనాఅధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేయాలని కోరారు.

# అభివృద్ధి పేరిట డబ్బులు వసూలు చేస్తే ఊరుకోం

- నియోజకవర్గంలో ప్రజలకు ఏ సమస్య ఉన్న నేరుగా సంప్రదించవచ్చు
- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి



ఆర్మూర్,విశాలభారతి:
తన పేరు చెప్పి అధికారుల పైన జూలుం చేయడం గాని డబ్బులు వసూలు చేయడం చేస్తే పార్టీ నాయకులను పార్టీ నుంచి సస్పెండ్ చేసి చర్యలు తీసుకుంటామని నియోజక వర్గ ఇన్చార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం రోజున పివిఆర్ భవన్లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న పథకాలు ప్రజలకు నేరుగా చేరుతాయని ఎవరు కూడా మధ్యవర్తులను నమ్మకూడదని నమ్మి డబ్బులు ఇవ్వవద్దని ఆయన నియోజకవర్గ ప్రజలకు సూచించారు. అలాగే బుధవారం రోజున కలెక్టరేట్లో జరిగిన సమావేశంలో ఇంచార్జ్ మినిస్టర్ జూపల్లి కృష్ణారావు ప్రజల సమస్యల గురించి సమావేశం నిర్వహించారు. దానిలో ముఖ్యంగా ఇందిరమ్మ ఇల్లుల నిర్మాణం, రాజీవ్ యువ వికాసం, దాన్యం కొనుగోళ్లపై నియోజకవర్గంలో ఎలా జరుగుతుందో అని వివరాలను తెలుసుకున్నారు . ఆర్మూర్ నియోజకవర్గంలో 3143 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఇప్పటికే 800 ఇల్లులు ముగ్గు వేసి పని ప్రారంభించడం జరిగిందని కొన్ని గ్రామాలలో మొదటి విడత లక్ష రూపాయలు బ్యాంకులోకి అర్హులకు వచ్చాయని తెలిపారు. మిగతా ఇల్లులు కూడా త్వరలో ప్రారంభించి పనులు పూర్తయ్యాలా చూస్తామన్నారు అలాగే కొంతమంది పేద ప్రజలకు ఇల్లు కట్టుకోవడానికి ఇబ్బందిగా ఉంటే మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇప్పిస్తామని తెలిపారు. రాజీవ్ యువ వికాసం మొదటి విడతలో రూ. 50,000,ఒక లక్ష అర్హులు గా ఉన్న వారికి జూన్ రెండవ తారీఖున పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈసీజన్ లో వరి ధాన్యం పంట ఎక్కువ సాగు రావడంతో కంటా ఆలస్యం అయిందని దాంతో కొద్దిగా ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు వచ్చాయని అయినా సరే ప్రతి ధాన్యం గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేసి రైస్ మిల్లర్లతో ఏమైనా ఇబ్బంది ఉంటే ప్రభుత్వమే మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తుందని ఆయన తెలిపారు. గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో దినపత్రికలలో హేమంత చారి అనే వ్యక్తి దొంగ డాక్యుమెంట్లు పట్టాలు సృష్టించి బ్యాంకు లోన్లు ఇప్పిస్తున్నారని వార్తల్లో కథనం లు చదవడం జరిగిందని ఆ కథనాలపై ఎంక్వయిరీ చేయించగా మాజీ ఎమ్మెల్యే తమ్ముడు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆశన్న గారి రాజేశ్వర్ రెడ్డికి ఎస్బిఐ బ్యాంకులో నాలుగు కోట్ల 10 లక్షల రూపాయల లోని ఇప్పించడం జరిగిందని అంతేకాకుండా హేమంత్ చారి దగ్గర దొంగ పత్రాలు సృష్టించి లోన్లు పొందిన వారు చాలామంది ఉన్నారని తెలిసిందని దీనిపై ఏసీపీతో మాట్లాడడం జరిగిందని అలాగే దీనిపై సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకునే విధంగా చూడాలని సిపిని కూడా కోరడం జరిగిందని అన్నారు.



## జర్నలిస్టుకు అక్రెడిటేషన్ కార్డు ప్రామాణికం కాదు

- టీడబ్ల్యూజేఎఫ్ సభ్యులందరికీ గుర్తింపు కార్డులు
- జర్నలిస్టుల పట్ల ప్రభుత్వ వివక్ష సరికాదు
- రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

కరీంనగర్ బ్యూరో,విశాలభారతి:
మీడియా రంగంలో పనిచేస్తున్న జర్నలిస్టులను జర్నలిస్టు అనడానికి ప్రభుత్వం జారీ చేసే అక్రెడిటేషన్ కార్డు ప్రామాణికం కాదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు.ప్రభుత్వం గుర్తించిన మీడియా సంస్థలు, జర్నలిస్టు యూనియన్లు ఇచ్చే గుర్తింపు కార్డుతో జర్నలిస్టుగా పరిగణించాలని ఆయన సూచించారు.శుక్రవారం జగిత్యాలలో టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఫెడరేషన్ జిల్లా సభ్యులకు యూనియన్ గుర్తింపు కార్డుల పంపిణీ జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య సంఘం సభ్యులకు గుర్తింపు కార్డులు అందజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జర్నలిస్టులందరు ఐక్యతతో ఉండాలని, కొంతమంది అక్రిడిటేషన్ కార్డు లేదనే పేరుతో వివక్ష చూపడం సరైంది కాదని,ఇది చట్ట వ్యతిరేకమైన చర్య అని అన్నారు.జర్నలిస్టును గుర్తించడం అంటే భారత ప్రభుత్వం ఆమోదించిన పత్రిక గుర్తింపు కార్డు మాత్రమే ప్రామాణికంగా తీసుకోవాలని అన్నారు. అక్రెడిటేషన్ అనేది కేవలం ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకంలో భాగంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. అలా కాకుండా అక్రిడిటేషన్ లేదనే పేరుతో జర్నలిస్టుల పట్ల ప్రభుత్వ అధికారులు, తోటి జర్నలిస్టులు వివక్ష చూపించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి కోసం అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాపితంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ సభ్యులందరికి గుర్తింపు కార్డులిస్తామని, ప్రతి జర్నలిస్టుకు సంఘం అండగా ఉంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, నేషనల్ కౌన్సిల్ మెంబర్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుదుతాడి బాపురావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ద్యావర సంజీవ రాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఏ.కిషన్ రెడ్డి, అధ్యక్షుడు ఎన్. జైపాల్, వేములవాడ అధ్యక్షుడు కరుణాకర్, జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు రాగం రమేష్, ఆముద లింగారెడ్డి, ఆర్.శ్రీనివాస్, నాయకులు కృష్ణ కుమార్, శ్రీనివాస రావు, చింత గంగాధర్, మహేష్, రోజా, జీవన్, కిషన్ రావు, రాజలింగం, మహేంద్ర నాథ్, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసిన నాయకులు

ఆర్మూర్ ,విశాలభారతి:
ఖుదా వంద్ పూర్ గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఆర్మూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బైండ్ల ప్రశాంత్ మండల అధ్యక్షులు హరీష్ ఆధ్వర్యంలో ముగ్గు పోశారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని, తక్షణమే స్పందించి మండలంలోని అత్యధిక ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మంద.మహిపాల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెంట ఇంద్రుడు. తుక్కన్న, చిరంజీవి, శ్రీకాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పేట లో ఘనంగా సీతారామచంద్రస్వామి మాస కళ్యాణం

సూర్యాపేట,విశాలభారతి:
సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బొడ్రాయి బజార్ లో గల శ్రీ వేదాంత భజన మందిరంలో శుక్రవారం శ్రీసీతారామచంద్రస్వామి జన్మ నక్షత్రం(పునర్వసు) సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పంచామృత అభిషేకం ,మాస కళ్యాణంను మందిర ప్రధాన అర్చకులు దరూరి సింగరాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో వేదాంత భజన మందిరం అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వర రావు,కోశాధికారి సోమ అశోక్,అర్చకులు ధరూరి రాఘవాచార్యులు,గోమటం ఫణి కుమారాచార్యులు, సోమ సుమన్, ఓరుగంటి చంద్రశేఖర్, శీల శంకర్, వాసా కృష్ణ, శ్రీనివాస్,చిత్తలూరి శ్రీధర్, ఈగ వెంకటేశ్వర్లు, శీల రేణుక,ధరూరి గోదాదేవి, తిరుమల అశ్విని,భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారి కళ్యాణం లో పాల్గొన్నారు.



## మద్దూర్ మున్సిపాలిటీలో నాలుగు గ్రామాలు విలీనం

మద్దూర్ ,విశాలభారతి:
నారాయణపేట జిల్లాలో కొత్తగా ఏర్పడిన మద్దూర్ మున్సిపాలిటీలోకి మరో నాలుగు గ్రామాలు విలీనం చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ తెలిపారు.ముందుగా మద్దూర్ మండలానికి రెనివట్ల గ్రామాన్ని కలిపి కొత్త మునిసిపాలిటీగా ఏర్పాటు చేయడం జరిగింది.గురువారం రోజు మరో నాలుగు గ్రామాలు బీంపూర్,నాగంపల్లి,చాపన్ చెరువు తండా,ఎర్రగుట్ట తండాలను మద్దూర్ మున్సిపాలిటీలో విలీనం చేసినట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయని పేర్కొన్నారు. ఆయా గ్రామాల పంచాయితీ ఆఫీస్ లోని డాక్యుమెంట్స్ అన్నీ మద్దూర్ మునిసిపాలిటీ ఆఫీస్ కి తరలించినట్లు తెలిపి,ఆయా గ్రామాల ప్రజలు ఈ విషయాన్ని గమనించి మున్సిపాలిటీకి సహకరించగలరని కోరారు.





## విద్యార్థులకు పరీక్షలు రాసుకోవడానికి మరోసారి అవకాశం కల్పించండి

- శాతవాహన యూనివర్సిటీ వి.సి కి బిఆర్ఎస్వి నాయకుల వినతి

కరీంనగర్,విశాలభారతి:
భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో 2018, 2019 విద్యా సంవత్సరానికి చెందిన ఎల్.ఎల్.బి విద్యార్థులకు I to VI సెమిస్టర్ ల వరకు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మరొకసారి పరీక్షలు రాయడానికి అవకాశం ఇవ్వాలని విద్యార్థుల పక్షాన శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ జాస్తి రవికుమార్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా బిఆర్ఎస్వి శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్ మాట్లాడుతూ.... విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మరోసారి అవకాశాన్ని కల్పించాలని వి.సి ని కోరడం జరిగిందని ఇందుకు విసి జాస్తి రవి కుమార్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నగర అధ్యక్షుడు బొంకురి మోహన్,ఎస్.ఆర్.ఆర్ కళాశాల బిఆర్ఎస్వి అధ్యక్షుడు నాయిని అన్వేష్, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉపాధిహామీ పథకానికి 2లక్షల కోట్లు కేటాయించాలి

నారాయణపేట, విశాలభారతి:
గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం 2లక్షల కోట్లు విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ , రైతుసంఘం జిల్లా అధ్యక్షులు అంజిలయ్య డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు దగ్గర జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్ అధ్యక్షతన జరిగిన ధర్నాలో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకాన్ని నిర్వహిస్తున్న తీరును నిరసిస్తూ కలెక్టర్ కి డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల పట్ల,ఉపాధి కూలీల పట్ల సవతి తల్లి ప్రేమను చూపిస్తుందని, మతోన్మాద జపం చేస్తూ దేశ ప్రజానికాన్ని పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. గ్రామీణ ఉపాది రంగానికి గత సంవత్సరం 90వేల కోట్లు ఖర్చు పెట్టారు.ప్రతి సంవత్సరానికి పెంచాల్సిన దానికి బదులుగా ఈ సంవత్సరం 86వేల కోట్లకు కుదించారు బడ్జెట్లో ఇది ఏ నీతి అని అడుగుతున్నాం.అలాగే పట్టణ ప్రాంతాల్లో కూడా పేద కూలీలు పెరిగిపోతున్నారు,పట్టణ ప్రాంతాలకు చుట్టుముడుతున్న గ్రామాలని నగరాలలో, పట్టణాలలో విలీనం చేశారు.గ్రామాలలో ఉపాధి పని చేసేవారు కాబట్టి,వాళ్ళందరూ కూడా వ్యవసాయ మీద ఆధారపడినటువంటి వాళ్ళు,కూలి మీద ఆధారపడ్డవారు కాబట్టి వాళ్లకు పట్టణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలప్ప, సాయిబాబా,ఎల్లప్ప,రేణమ్మ, కిష్టప్ప, గోవింద్,హన్మంతు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పవన్, మహేష్, లతోపాటు కూలీలు పాల్గొన్నారు.



## పేద ప్రజల జీవితాలలో వెలుగులో నింపుతున్న ప్రజా ప్రభుత్వం

- తెలంగాణ ఆడపడుచుల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం. ప్రభుత్వ విప్ డాక్టర్ రామ్ చంద్రు నాయక్.

నర్సింహులపేట, విశాలభారతి:
మండల కేంద్రంలో శుక్రవారం రైతు వేదికలో లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, ఇందిరమ్మ ఇళ్లు హామీ పత్రాలు చెక్కులను ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామ్ చంద్ర నాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమావేశాన్నీ ఉద్దేశించి వారు మాట్లాడుతూ దొరల నిరంకుశ పరిపాలన వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దివాలా తీసిన ప్రజలకు ఇచ్చిన మాటపై కట్టుబడి అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల ముందుకు తీసుకెళ్తూ మరియు మహిళల ఆర్థికంగా అన్ని విధాలుగా చైతన్యపరిచి వారి జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు వడ్డీలేని రుణాలు అందజేసినట్లు తెలిపారు. తెలంగాణ ఆడపడుచులు ప్రభుత్వ రుణాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని . ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల కోసమే రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అహర్నిశలు పడుతుందని వారు వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం నూతన ఇసుక పాలసీ తేనున్నట్లు వారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ రమేష్ బాబు, ఎంపీడీవో యాకయ్య, ఏవో వినయ్ కుమార్, రెవిన్యూ సిబ్బందిలు పంచాయతీ కార్యదర్శులు మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జనకుల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు సతీష్ గౌడ్, మండల ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సెల్ అధ్యక్షులు మహబూబ్ ఖాన్, దస్రు నాయక్, వెంకన్న గౌడ్, బిక్షం, కడుదుల రామకృష్ణ, శేరి రామకృష్ణ, గోపతాండ మాజీ ఉపసర్పంచ్ రాజేందర్ నాయక్, అనిల్ కుమార్ యాదవ్, స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు లబ్ధిదారులు మహిళలు పాల్గొన్నారు.

## భద్రతకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు

- ఎస్సై చలికంటి నరేష్
- అనుమతి లేకుండా డీజే పెట్టిన కేసులో వాహనం సీజ్



గరిడేపల్లి, విశాలభారతి:
ప్రజల శాంతి భద్రతకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై చలికంటి నరేష్ హెచ్చరించారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం గురువారం సాయంత్రం 6 గంటల సమయంలో పోలీసులు కాల్వపల్లి గ్రామంలో పర్యటించుచుండగా చనగాని నర్సింహారావు అనే వ్యక్తి అనుమతి లేకుండ డీజే ఏర్పాటు చేసి, ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. కాల్వపల్లి గ్రామానికి చెందిన కలవకుంట్ల గణేశ్ వివాహ ఊరేగింపులో డీజే ఉపయోగించబడుతుండటంతో, ఇది ప్రజా శాంతికి భంగం కలిగిస్తుందని వెంటనే పోలీసులు డీజే వాహనాన్ని సీజ్ చేసి, కేసు నమోదు చేశారు.



## నిరుపేదలకు సొంతింటి కల సాకారం..
# ఇందిరమ్మ ఇళ్ల లక్ష్యం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- మొదటి విడతలో 2047 మంది లబ్ధిదారులకు ఇళ్ళ మంజూరు
- నియోజకవర్గం వ్యాప్తంగా 3500 ఇళ్ల మంజూరు

**పటాన్ చెరు,విశాలభారతి**

రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండలం చిన్న కంజర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా లబ్ధిదారుడి గృహ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు సొంత స్థలం ఉంటే ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తూ సొంతింటిని నిర్మించడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా 3500 ఇల్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారిని గుర్తించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. పూర్తి పారదర్శకతతో రాజకీయాలకు అతీతంగా అర్హులకే వీటిని కేటాయించడం జరిగిందని స్పష్టం చేశారు. మొదటి విడతలో 2047 మంది లబ్ధిదారులకు ఇల్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇళ్ల నిర్మాణ దశకు అనుగుణంగా నిధులు విడుదల అవుతాయని తెలిపారు. చిన్న కంజర్ల గ్రామంలో 65 మంది లబ్ధిదారులకు ఇల్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రంగారావు, ఎంపీడీవో యాదగిరి, గృహ నిర్మాణ శాఖ డిఈ రవీందర్, గ్రామీణ నీటిపారుదల శాఖ డిఈ శ్రీనివాస్, గ్రామ మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్య పుస్తకాల పంపిణీ

**ఓదెల, విశాలభారతి:**

ఓదెల మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు 202526 విద్యా సంవత్సరానికి సంబంధించిన పాఠ్య పుస్తకాల పంపిణీని ఓదెల ఎంఈవో వై రమేష్ ప్రారంభించారు.ప్రతి సంవత్సరం ప్రభుత్వం అందించే పాఠ్య పుస్తకాలు అన్ని పాఠశాలకు ఓదెల మానవ వనరుల కేంద్రం నుండి ప్రారంభించామని,ఇప్పటికే నోటు పుస్తకాలు సైతం అన్ని పాఠశాలలకు అందించినట్లు తెలిపారు.




# ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి.

**సూర్యాపేట,విశాలభారతి:**




కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పల్లా వెంకట్ రెడ్డి అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలో జిల్లా కార్యవర్గం బూర వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల హక్కులను కాలరాస్తూ నియంతృత్వం పాలన సాగిస్తూ నిత్యవసర ధరలను పెంచి సామాన్య ప్రజలపై భారం మోపి పేద ప్రజల నడ్డి విరుస్తుందని విమర్శించారు. ఆపరేషన్ కగార్ పేరుతో బూటక ఎన్కౌంటర్లు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని వెంటనే మావోయిస్టులతో చర్చలు జరిపి ఆపరేషన్ నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలతో పాటు ఇందిర ఇండ్లు ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా జూన్ 8న సిపిఐ సూర్యాపేట జిల్లా మహాసభలు సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు ఎల్లవుల రాములు, ఉస్తెల నారాయణరెడ్డి, ధూళిపాల ధనంజయ నాయుడు, మేకల శ్రీనివాసరావు, కృష్ణారెడ్డి, మండవ వెంకటేశ్వర్లు, ఎల్లంల యాదగిరి, పోకల వెంకటేశ్వర్లు, హనుమంతరావు, గుండు వెంకటేశ్వర్లు, దేవరం మల్లేశ్వరి, ఎస్కే లత్తు తదితరులు పాల్గొన్నారు.



టీపీసీసీ అడ్వైసరీ కమిటీ సభ్యుడిగా నియమితులైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ నాగోల్ లోని ఉప్పల శ్రీనివాస్ నివాసానికి వచ్చిన సందర్భంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త.

**ఎల్బీనగర్ విశాల భారతి :**

## సైబర్ క్రైమ్ పై గ్రామస్తులకు అవగాహన

- సిఐ పులి రమేష్

**విశాలభారతి, ఎల్కతుర్తి:**



ఎల్కతుర్తి మండలంలోని జగన్నాథ్ పూర్ గ్రామస్తులకు సైబర్ క్రైమ్ గురించి అవగాహన కల్పించి ఎవరైనా ఫోన్ చేసి మీరు లక్కీ డ్రాలో విన్ అయ్యారు 50,000 కట్టమని అడగగా మీకు ఐదు లక్షలు వస్తాయని చెప్తారు. అలాంటి నేరస్తులను గుర్తించి మోసపోకుండా ఉండాలని ఎక్కడైనా అనుమానాస్పదంగా కనబడ్డ వ్యక్తులను వెంటనే 100 నెంబర్కు డయల్ చేసి పోలీసులకు తెలియపరచాలని కోరారు యువత కూడా మత్తు పానీయాలకు మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా జాగ్రత్తగా ఉండాలని లేని పక్షంలో చట్టరీత్యా నేరస్థులవుతారని పేర్కొన్నారు ఈ అవగాహన సదస్సులో జగన్నాధపురం రైతులు యువకులు గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## ఆలుమల్ల కుటుంబాన్ని పరామర్శించిన
# మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి

**విశాలభారతి హుజూరాబాద్ :**

హుజూరాబాద్ మండలం రాజపల్లి గ్రామానికి చెందిన ఆలుమల్ల రామకృష్ణ రెడ్డి (ఆర్కే) తండ్రి ఆలుమల్ల సరేందర్ రెడ్డి ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో మృతుడి కుటుంబాన్ని మాజీ మంత్రివర్యులు ఇనుగాల పెద్దిరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆలుమల్ల సరేందర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ధైర్యపరచి, తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. సురేందర్ రెడ్డి టీటిపి పార్టీలో కీలక పాత్ర పోషించారని, తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేశారని మాజీ మంత్రి పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.

## రాజ్ గోపాల్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరం

- యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి

**మునుగోడు,విశాలభారతి:**



మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న శాసనసభ్యులు, ప్రజానాయకులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరించుకొని, జూన్ 01న ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు మునుగోడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నాం. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని యువత, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనాలని, తమ రక్తదానంతో ప్రాణాలను కాపాడే మహత్తర సేవలో భాగస్వాములవ్వాలి ఈ శిబిరాన్ని విజయవంతం చేయడంలో కాంగ్రెస్ పార్టీ మరియు యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ముందుండాలని నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ తమ పాత్రను నిర్వర్తించాలని ఆయన ఆకాంక్షించారు.

## అందాల పోటీలకు కోట్లు రైతన్నకు భరోసకు తూట్లు

- బిఆర్ఎస్ నాయకులు వర్నె మోహన్ రావు.

**సైదాపూర్ ,విశాలభారతి:**



వానాకాలం అంచుల వద్ద నిలబడి ఉన్న రైతన్నకు పెట్టుబడి అనే సాధనాలేవీ లేకుండా పోతున్న సమయంలో, ప్రభుత్వ వైఖరిపై బీఆర్ఎస్ నేత వర్నె మోహన్ రావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయాన్ని వదిలేసి వికాసం పేరుతో వేసే రంగుల కోటల వెనుక రైతన్న బాధలను మర్చిపోవడం శోచనీయమన్నారు.అంతర్జాతీయ అందాల పోటీలకు ప్రభుత్వం రూ. 200 కోట్లు ఖర్చు చేస్తోంది. కానీ రైతన్న చేతిలో నాట్లు వేయడానికి కనీస భరోసా లేదు అందాల పోటీలకు కోట్లు రైతు భరోసాతూట్లు అని అన్నారు. వానాకాలం సాగుకు ఇది అత్యంత కీలక సమయమని ఆయన పేర్కొన్నారు.వానలు పడొచ్చు భూములు తడవొచ్చు కానీ రైతన్న చేతిలో చిల్లర లేకపోతే పంటలు ఎలా పండుతాయని ఆవేదనతో వ్యక్తం చేశారు.రైతు భరోసా పథకం ద్వారా రైతులకు ఆర్థికంగా సహాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వాగ్దానాలతో కాదు వాస్తవ చర్యలతో రైతన్న గుండెకు భరోసా ఇవ్వాలన్నారు.ప్రభుత్వ ప్రాధాన్యతలు తిరిగి చూసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన హితవు పలికారు. రైతు బలపడితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. శబ్దాలకు కాదు, కార్యాచరణకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.



## ఓయూలో మంత్రి శ్రీధర్ బాబు
# జన్మదిన సందర్భంగా అన్నదానం

**విశాలభారతి, ఓయూ:**

ఉస్మానియా యూనివర్సిటీ లో శుక్రవారం ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను తెలంగాణ రీసెర్చ్ స్కాలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. TGRSA జనరల్ సేకరేటరీ డాక్టర్ జనగామ సంతోష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు,మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనగామ సంతోష్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం డల్లస్ లాంటి ప్రాంతాలకు వెళ్లి అనేకమంది పారిశ్రామికవేత్తలను కలిసి, ఎన్నో పరిశ్రమలు, పెట్టుబడులను తెలంగాణకు అందించడం జరిగిందన్నారు. తెలంగాణలో ప్రజల మౌలిక జీవన స్థితిగతులను మార్చడం కోసం గ్రామస్థాయి నుండి మార్పు తీసుకురావడానికి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం, సుస్థిరమైన ప్రజా పాలనను అందించడం కోసం కృషి జరుగుతుందన్నారు. దుద్దిల్ల శ్రీధర్ బాబు ఎంతోమంది యువతకు మార్గదర్శకంగా నిలిచారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో TGRSA అధ్యక్షుడు పొన్నం ముత్యం గౌడ్, చైర్మన్ దూడపాక సురేష్, తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల వేదిక చైర్మన్ కంచర్ల బద్రి, కమలాకర్, పులిగంటి సురేష్, కిరణ్ పలువురు పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.



## గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణి బాధ్యత రహితం

- కుల వివక్షను ప్రోత్సహించేలా అలుగు వర్షిణి వ్యాఖ్యలు
- ఓయూ విద్యార్థి సంఘాలు నిరసన

**విశాల భారతి, ఓయూ:-**

దళిత విద్యార్థులపై ఎస్సీ గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణి ఇటీవల ఓ ఆడియోలో మాట్లాడిన వ్యాఖ్యలను ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘాల నాయకులు శుక్రవారం ఖండించారు. “గురుకుల పాఠశాలల్లో చదివే విద్యార్థులు టాయిలెట్లు కడగడం, ఎవరి రూమ్ వాళ్లే క్లీన్ చేసుకోవటంలో తప్పేంటి. ఎవరొచ్చి చేస్తరు, గురుకులాల పిల్లలు పాష్ ఫ్యామిలీ నుంచి రాలేదు వాళ్ల టేబుల్ మీదకి ఫుడ్ రాదు అన్న వ్యాఖ్యలు హాస్యాస్పదంగా, బాధ్యత రహితం అన్నారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట నిరసన వ్యక్తం చేసి మాట్లాడుతూ. రోటీలు చేయాల్సిందే, నేర్చుకుంటరు కదా" అని వారు వారం క్రితం చేసిన ఈ వ్యాఖ్యలు బుధవారం వెలుగులోకి వచ్చాయి.అవమానకరంగా, కుల వివక్షను ప్రోత్సహించేలా ఉన్నాయని దళిత బిడ్డలంటే ఈ అధికారులకు ఎందుకంత వివక్ష. ఎస్సీ గురుకులాల్లో టాయిలెట్లు, హాస్టల్ గదులను విద్యార్థులతో క్లీన్ చేయించాలని ఆదేశాలు ఇచ్చిన ఐఏఎస్ ఆఫీసర్ను విధుల నుంచి తొలగించి చర్యలు తీసుకోవాలి ఓయూ విద్యార్థి సంఘాల నాయకులు ఖండించారు. ఈ కార్యక్రమం లో అంసా ఓయూ అధ్యక్షులు నామ సైదులు, AISF రాష్ట్ర నాయకులు గ్యార నరేష్, మాల సంఘాల జేఏసీ నాయకులు మాదాసు రాహుల్, మాసంపల్లి శ్రీకాంత్, మదునూరి రాహుల్, దివాకర్, సతీష్, రమేష్ నవీన్ పాల్గొన్నారు

## సాహితీ వేత్త పెద్దిరెడ్డి గణేష్‌కు ఎన్టీఆర్ స్మారక అవార్డ్

**సూర్యాపేట,విశాలభారతి:**



విజయవాడ కు చెందిన ప్రముఖ ఎక్స్ రే సాంస్కృతిక సంస్థ ప్రతి ఏటా స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి పురస్కరించుకుని స్మారక అవార్డులను ఇస్తుంది.ఈ సంవత్సరం రెండు తెలుగు రాష్ట్రాలలోని వివిధ రంగాలలో ప్రముఖులైన వారిని ఈ అవార్డుకు ఎంపిక చేసింది. మనం వికాస వేదిక స్థాపించి,గత మూడు దశాబ్దాలుగా రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో సాహితీ ,సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించిన సూర్యాపేట కు చెందిన పెద్దిరెడ్డి గణేష్ ను ఈ అవార్డ్ వరించింది..నేడు 31 శనివారం సాయంత్రం విజయవాడ సిద్దార్థ కళాశాల ఆడిటోరియంలో ఈ అవార్డ్ ప్రధానం జరగనున్నది. ఇదే వేదిక పై ప్రముఖ నటులు నట కిరీటి రాజేంద్ర ప్రసాద్ కు ఎన్టీఆర్ విశిష్ట పురస్కారాన్ని ఇవ్వనున్నారు.పెద్దిరెడ్డి గణేష్ కు ఈ అవార్డ్ రావటం తో జిల్లా వ్యాప్తం గా ఉన్న సాహితీ ప్రియులు సంతోషం వ్యక్త పరిచి శుభా కాంక్షలు తెలిపారు.

## చిలకలుగూడ ఏసీపీ శశాంక్ రెడ్డి ని
# కలిసిన కాంగ్రెస్ నాయకులు

**సికింద్రాబాద్,విశాలభారతి:**



ఇటీవల బదిలీపై వచ్చిన చిలకలగూడ ఏసీపీ శశాంక్ రెడ్డి ని పలువురు నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం చేశారు. ఈ సన్మాన కార్యక్రమం కాంగ్రెస్ నాయకులు జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు కుమార్, పాపాసెట్, దుర్గయ్య, వినోద్, రామాంజనేయులు, చంద్రమోహన్ యాదవు, శంకర్ రావు, ప్రతాప్ కుమార్, బ్యాంక్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక



## మెర్సీ కిల్లింగ్ సినిమాలో నటించిన బేబి హారిక కు ప్రతిష్టాత్మక గద్దర్ అవార్డ్ !!!




తెలంగాణ ప్రభుత్వం తెలుగు చిత్ర పరిశ్రమకు అందిస్తున్న ప్రతిష్టాత్మక గద్దర్ అవార్డ్స్ లో మెర్సీ కిల్లింగ్ లో నటించిన బేబి హారిక ఉత్తమ చైల్డ్ ఆర్టిస్టులుగా గద్దర్ అవార్డ్స్ కు ఎంపికయ్యారు. సాయి సిద్దార్ద్ మూవీ మేకర్స్ బ్యానర్ పై తెరకెక్కిన సినిమా "మెర్సీ కిల్లింగ్" సాయి కుమార్, పార్వతీశం, ఐశ్వర్య, బేబి హారిక ప్రధాన పాత్రల్లో సిద్ధార్ద్ హరియల, మాధవి తాలబత్తుల నిర్మించిన ఈ సినిమాకు శ్రీమతి వేదుల బాల కామేశ్వరి సమర్పించారు. సూరపల్లి వెంకటరమణ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాకు జి.అమర్ సినిమాటోగ్రాఫి అందించగా ఎం.ఎల్.రాజా సంగీతం సమకూర్చారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ఆధారంగా తెరకెక్కిన చిత్రం మెర్సీ కిల్లింగ్ . స్వేచ్ఛ అనే అనాధ బాలిక తనకు న్యాయం జరగాలంటూ ఈ కథ ప్రారంభం అవుతుంది. గత ఏడాది ఏప్రిల్ 12న థియేటర్స్ లో విడుదలై మంచి విజయం సాధించింది. ఎమోషనల్ కథ కథనాలను సమాజంలో జరిగే కొన్ని సంఘటనలను తీసుకొని చేసిన మెర్సి కిల్లింగ్ సినిమా ప్రస్తుతం అహాలో స్ట్రీమింగ్ అవుతోంది.



## శ్రీలీల బౌన్స్ బ్యాక్ అవుతుందా..?

ధమాకాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన శ్రీలీల ఆ సినిమాతోనే ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్ గా మారింది. అప్పటి నుంచి స్టార్ ఛాన్స్ లతో అదరగొట్టేస్తున్న అమ్మడు ప్రతి సినిమాతో తనను అభిమానిస్తున్న ఆడియన్స్ ను సర్ ప్రైజ్ చేస్తూనే వస్తుంది. హీరోయిన్ గా నటించడం అందరు చేస్తారు కానీ హీరోలతో ఈక్వల్ గా డ్యాన్స్ చేసే కథానాయికలు చాలా తక్కువ మంది ఉన్నారు. వారిలో శ్రీలీల పేరు బాగా వినిపిస్తుంది.స్టార్ ఛాన్స్ లు వచ్చాయి కానీ వాటి ఫలితాల వల్ల శ్రీలీల కాస్త వెనకపడింది. గుంటూరు కారం తర్వాత పెద్దగా అవకాశాలు అందుకోని శ్రీలీల నెక్స్ట సినిమాల విషయంలో కాస్త జాగ్రత్త వహిస్తుంది. ప్రస్తుతం అమ్మడు మాస్ మహారాజ్ రవితేజతో మాస్ జాతార సినిమా చేస్తుంది. ఈ సినిమాతో మరోసారి ధమాకాని మించిన హిట్ అందుకోవాలని చూస్తుంది అమ్మడు. ఇక నెక్స్ట బాలీవుడ్ లో కూడా అక్కడ యువ హీరో కార్తీక్ ఆర్యన్ తో సినిమా చేస్తుంది అమ్మడు. ఆ సినిమా టీజర్ తోనే బీ టౌన్ ఆడియన్స్ కి దగ్గరైంది శ్రీలీల. ఆషికి ఫ్రాంచైజీలో భాగంగా ఆషికి 3 గా వస్తున్న ఈ సినిమా మీద శ్రీలీల కూడా చాలా హోప్స్ పెట్టుకుంది. ఐతే ఈ సినిమాలతో శ్రీలీల తిరిగి బౌన్స్ బ్యాక్ అవ్వాలని చూస్తుంది. తన యాక్టింగ్ టాలెంట్ తో ఇప్పటికే మంచి గుర్తింపు తెచ్చుకున్న శ్రీలీల నెక్స్ట సినిమాలతో హిట్ ట్రాక్ ఎక్కాలని చూస్తుంది. తెలుగు, హిందీలోనే కాదు తమిళ్ లో కూడా శ్రీలీల శివ కార్తికేయన్ తో పరాశక్తి సినిమాలో నటిస్తుంది. ఆ సినిమా మీద కూడా ఆడియన్స్ లో మంచి బజ్ ఉంది. తప్పకుండా రాబోతున్న ఈ సినిమాలు శ్రీలీలకు మంచి క్రేజ్ తెచ్చేలా ఉన్నాయి.టాలీవుడ్ డాన్సింగ్ క్వీన్ గా శ్రీలీల ఇప్పటికే టాప్ లీగ్ లో ఉండగా ఇక నెక్స్ట సినిమాలు కూడా ఆమె కి హిట్ ఇచ్చి ఎంకరేజ్ చేస్తే తప్పకుండా మళ్లీ శ్రీలీల తిరిగి ఫాంలోకి వచ్చే అవకాశం ఉంటుంది. ఒకటి రెండు ఫ్లాపులు పడితే వెనక్కి తగ్గే టైపు తను కాదని ఇప్పటికే ప్రూవ్ చేసిన శ్రీలీల రాబోతున్న సినిమాలకు ఆమెకు అంత మంచిగా కలిసి రావాలని ఆమె ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.